# దేశ రాజకీయాలలో కెసిఆర్ కీలకపాత్ర

- సీఎం కేసీఆర్ నాయకత్వానికి దేశ వ్యాప్తంగా మద్దతు
- సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న ...స్థానిక సర్పంచ్ కోరం రజిని, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస్ రెడ్డి



**శామ్, ఫిబ్రవరి17(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ. బయ్యారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు శు క్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కంది సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, జామెంట్రీ బాక్స్, పెన్నులును స్థానిక సర్పంచ్ కోరం రజని, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది, అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా కార్యక్రమంలో పాల్గొని పలు రకాల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతిథులు, నాయకులు మాట్లాడుతూ.. సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది అన్నారు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత అపర భగీరథుడు బంగారు తెలంగాణ నిర్మాత గౌరవ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయన్నారు, సాధించుకున్న తెలంగాణ అభివృద్ధి ఫలాలను ప్రజలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్నారు అన్నారు. ఒకవైపు సంక్షేమ మరోవైపు అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా నిలపారు అన్నారు, సీఎం కేసీఆర్ నాయకత్వానికి దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తుంది అని తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు, రైతుబంధు దళిత బంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కేసిఆర్ కిట్లు బీసీలు, ఎస్సీలు ఎస్టీల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాలకు సమానంగా న్యాయం చేస్తున్నారు, భవిష్యత్తు పై ముందు చూపు ఉన్న సీఎం కేసీఆర్ బీఆర్ఎస్‌తో జాతీయ రాజకీయాల్లోకి రాణిస్తారు అని ఆశాభావం వ్యక్తం చేశారు, సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం స్ఫూర్తితో రాజ్యసభ సభ్యులు శ్రీ జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమము పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక సొసైటీ వైస్ చైర్మన్ బత్తుల వెంకట్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్కే జాంగిర్, పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ముల్లంగి వెంకట్ రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బూర రమేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు పోతునూరి సంతోష్, పార్టీ సోషల్ మీడియా సభ్యులు పాపాల వీరబాబు, రాము, తదితరులు పాల్గొన్నారు.





